# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 13 జూలై 2025 పేజీలు : 10




## విద్యార్థిని విద్యార్థుల పాలిట ఆశా దీపాలు



- గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, కళాశాల హాస్టల్స్ కలెక్టర్
- మౌలిక వసతులపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం
- మెదక్ జిల్లాలో 8 గిరిజన సంక్షేమ ప్రీ మెట్రిక్ ,పోస్ట్ మెట్రిక్ ప్రభుత్వ, రెసిడెన్షియల్ హాస్టల్స్ మరమ్మత్తుల నిమిత్తం 2 కోట్ల 21 లక్షల నిధులు మంజూరు.
- ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు
- మెరుగైన భవిష్యత్ కి భరోసా కల్పన
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ తాళాలు ఇచ్చేవరకు కదిలేదే లేదు

- అధికారులు స్పందించక పోవడంతో ఆఫీస్ వరకు పాదయాత్ర
- ఆర్డీవో కార్యాలయం ముట్టడి, ఆర్ డి ఓ కార్యాలయం ముందు బైఠాయింపు
- అధికారులతో జరిగిన చర్చలు విఫలం



# కాలేశ్వరం మన్ను.. అక్రమార్కుల కన్ను





మెదక్ జిల్లాలో కాలేశ్వరం మట్టి పై అక్రమార్కుల కన్ను రోజురోజుకి పెరిగిపోతుంది. దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నట్టుగా అక్రమ మట్టి వ్యాపారం నిరంతర ప్రక్రియగా సాగిస్తున్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరిట నామకరణం చేసి కాలేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామాలలోని రైతుల భూములకు నష్ట పరిహారం చెల్లించి ప్రాజెక్ట్ పనుల నిమిత్తం భూములను సమర్పించుకున్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రాజెక్టు పనులను 2324 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పనులు నిలిచిపోయాయి.

# డ్రై డిఎస్ఆర్ పద్ధతిలో వరి సాగు లాభదాయకం

సాయికుమార్

**నంగునూరు( ప్రజా జ్యోతి)** నంగునూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన రైతు లింగా రెడ్డి, తిరుపతి రెడ్డి పొలం వద్ద శనివారం రోజు డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో మెట్ట వరి సాగు డెమో కార్యక్రమం విజయవంతంగానిర్వహించబడింది. ఈ పద్ధతిలో భూమిని బురద చేయకుండా, నేరుగా పొడి దుక్కిలోనే వరి విత్తనాన్ని మరియు ఎరువుని ఒకేసారి యంత్ర పరికరం ద్వారా వేస్తూ విత్తడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఏరియా మేనేజర్ సాయికుమార్ మాట్లాడుతూ డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో కూలీల ఖర్చు లేకుండా, తక్కువ నీటి వినియోగంతో వరి సాగు చేయవచ్చును. సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే, విత్తన మోతాదు 10-12 కిలోలుదొడ్డు రకాలకు 8-10 కిలోలు సన్న రకాలకుమాత్రమే పడుతుంది. అని తెలియజేస్తూ రైతులు ఒక్కో ఎకరానికి 8,000




నుండి 10,000 వరకు ఖర్చు ఆదా చేసుకోవచ్చు. భవిష్యత్ సాగు ఒకగొప్పమార్గదర్శకంగా నిలుస్తుంది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూర్ , కోహెడా మండల కమ్యూనిటీ ఫెసిలిటేటర్ కందికట్ల భార్గవి,అలాగే పలువురు రైతులు పాల్గొన్నారు

# అరులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

**సిద్ధిపేట( ప్రజా జ్యోతి )**ంకులగణన చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి చూపిస్తున్నాం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో 14వ మున్సిపల్ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆలకుంట మహేందర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజకు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఇంటి కలను సాకారం చేస్తున్న మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు రానివారు ఆందోళన పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం అని అన్నారు. గతంలో డబుల్ ఇల్లు ఇస్తామని చెప్పి కెసిఆర్ మాయమాటలు చెప్పి కాలయాపన చేశారు అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఆయన కుటుంబం సంక్షేమం తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పెంచుకున్నారు అని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారు అని అన్నారు. అప్పుల రాష్ట్రంగా తెలంగాణను కెసిఆర్ మార్చారని కానీ ఆ అప్పులను చెల్లిస్తూ తెలంగాణ రాష్ట్ర



అభివృద్ధి అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కుల గణన చేసి దేశానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. ఎంత కష్టమైనా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుంది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు రాష్ట్రంలో దాడులు అలజడి చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దొంగ డ్రామాలు నాటకాలను ప్రజలు నమ్మవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గయాజుద్దీన్ సనా రజిత వల్లపు శ్రీకాంత్ రాకేష్ సాయి ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు.ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన,నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు.ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు.

## తూర్పు కాపు సామాజిక వర్గనీతో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని తున ఆవేదన వ్యక్తం చేసారు.

## దరఖాస్తులకు స్వీకరణ




**జగదేవపూర్: జూలై 12(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హెడకుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మాధవరెడ్డి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి తెలిపారు. అర్హులైనా అభ్యర్థులు ఈనెల 14 నుండి 19 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. హెడ కుక్ కి 10 వ తరగతి ఉత్తీర్ణులై, అసిస్టెంట్ కుక్ కి 7 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. అలాగే మోడల్ స్కూల్ అనుసంధాన గర్ల్స్ హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ 2,వాచ్ మెన్ 1, స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని 7వ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉండాలని ఈ నెల 15 నుంచి 19 వరకు స్థానిక కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తూ కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**హుస్నాబాద్, జూలై 12 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం ను స్వాగతిస్తూ ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. కులగణన పై జులై 10న క్యాబినెట్ ఆమోదం తెలపగా బీసీలకు 42 శాతం క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు , మాజీ కౌన్సిలర్లు చిత్తర పద్మ రవీందర్ , మాదరవేన శ్రీనివాస్ , వల్లపు రాజు, పున్న సది , సరోజన, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి , మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, పెరుమండ్ల నర్సాగౌడ్ , వివి రమణ , రమేష్, వెన్న రాజు, బోనగిరి రజిత, దండి లక్ష్మి, కమలమ్మ, దండి కొమురయ్య , బత్తుల రవి , సాగర్, శ్రీకాంత్, నగేష్ , రాకేష్, విశ్వతేజ , తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం మన్ను.. అక్రమార్కుల కన్ను





యదేచ్ఛగా అక్రమ తవ్వకాలు

నిరంతర ప్రక్రియగా వ్యాపారం

**నర్సాపూర్/కౌడిపల్లి/వెల్దుర్తి (ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లాలో కాలేశ్వరం మట్టి పై అక్రమార్కుల కన్ను రోజురోజుకి పెరిగిపోతుంది. దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నట్టుగా అక్రమ మట్టి వ్యాపారం నిరంతర ప్రక్రియగా సాగిస్తున్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరిట నామకరణం చేసి కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామాలలోని రైతుల భూములకు నష్ట పరిహారం చెల్లించి ప్రాజెక్ట్ పనుల నిమిత్తం భూములను సమర్పించుకున్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రాజెక్టు పనులను 2324 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పనులు నిలిచిపోయాయి. దీంతో జిల్లాలోని మండలాలైన నర్సాపూర్, కౌడిపల్లి, వెల్దుర్తి మండలాలలోని రెడ్డిపల్లి, వెంకటాపూర్ ఆర్, మంగళపర్తి పరిధి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు పనులు అసంపూర్తిగానే ఆగిపోయాయి. దీంతో "కాలేశ్వరం మన్నుపై అక్రమార్కుల కన్ను" ప్రదర్శిస్తున్నారు. మూడు మండలాలకు సంబంధించిన గ్రామాలలో నిరంతర ప్రక్రియగా జెసిబి సహాయంతో టిప్పర్లు, ట్రాక్టర్లు వంటి వాహనాలలో మట్టిని తరలించి తమ వ్యాపారాన్ని సాగిస్తూ లాభాలు అర్జించుకుంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా కాళేశ్వరం మట్టిని మరింత దండుకుంటున్నారు. పగలు రాత్రిళ్ళు అనే తేడా లేకుండా మట్టిని తవ్వేస్తూ జేబులు నింపుకుంటున్నారు. గతంలో 'కాళేశ్వరం మట్టి ఖాళీ'అని వార్తలు ప్రచురితం అవడంతో సంబంధిత కాళేశ్వరం ఏఈ, ఈఈలు స్పందించి అనుమతులు లేకుండా మట్టి తరలింపు పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ అక్రమార్కులు వాటిని పెడచెవిన పెట్టి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ కాళేశ్వరం మట్టిపై వేలల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత కాళేశ్వరం అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని మండలాలలోని ప్రజలు కోరుతున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ తాళాలు ఇచ్చేవరకు కదిలేదే లేదు



అధికారులు స్పందించక పోవడంతో ఆఫీస్ వరకు పాదయాత్ర

ఆర్డీవో కార్యాలయం ముట్టడి, ఆర్ డి ఓ కార్యాలయం ముందు బైఠాయింపు

అధికారులతో జరిగిన చర్చలు విఫలం

**జహీరాబాద్, జూలై 12( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ తాళాలు ఇస్తామని అధికారులు చెప్పిన మాట ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద బైఠాయించడం జరిగింది, బెడ్ రూమ్ ఇండ్ల నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు సుమారుగా 6 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముట్ట డించడం జరిగింది. ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన సందర్భంగా తాసిల్దార్ ఆర్డిఓ కార్యాలయం ఏఓ డిఎస్పి చర్చలు జరిపారు, తాళాలు ఇస్తే తప్ప కదిలేదే లేదని భీష్మించడం తో చర్చలు విఫలం కాగా ఇక్కడే బైఠా యించడం జరిగింది. అంతకు ముందు పాదయాత్ర మార్గ మధ్యంలో పోలీసులు అడ్డగిస్తే రోడ్డుపై బైఠాయించడంతో పాద యాత్రకు అనుమతించారు. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు ప్రకటించిన తేదీ ప్రకారం ఈరోజు ఇవ్వాల్సిన తాళాలు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పకుండా అధికారులు దాటవేయడం దొంగచాటుగా రాత్రికి రాత్రి ప్రకటనలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని తక్షణమే లబ్ధిదారుల తాళాలు ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. తాళాలు ఇచ్చేవరకు ఉద్యమం ఆపేది లేదని అన్నారు వందల మంది లబ్ధిదారులు పేదలు మహిళలు ఇంత పెద్ద ఎత్తున ఇబ్బందులకు పడుతున్న ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు తక్షణమే ఈ రోజు తాళాలు ఇవ్వడానికి వస్తామన్న ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు దృష్టి సారించాలని వెంటనే ఇప్పించేందుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి సలీముద్దీన్ బక్కన్న లబ్ధిదారులు స్వప్న పుష్ప నాగమ్మ శివకుమార్ శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున లబ్ధిదారులు మహిళలు పేదలు హాజరయ్యారు.

## పోలీస్ పహారా మధ్య మంత్యా అంత్యక్రియలు

శోక సంద్రం లో మృతుని కుటుంబికులు

వసూరాం తాండలో పోలీసు బందోబస్తు

గట్టి నిఘాలో

మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి )** మానవ మృగంలా కర్కషంగా అతి కిరాతకంగా తమ్ముడు అన్న ను కల్లు సీసాతో పొడిచి చంపిన మంత్యా అంత్యక్రియలు పోలీస్ పహారా మధ్య జరిగాయి.మండల పరిధిలోని అంసానిపల్లి వసూరాం తండాలో అన్న దమ్ముల మధ్య భూ వివాదం, డబ్బుల విషయంతో జరిగిన గొడవ హత్యకు దారి తీసింది. విధితమే కాగా మంత్యా బంధువులు పోస్ట్ మార్టం చేయొద్దంటు శనివారం జిల్లా కేంద్రం మెదక్ ఏరియా హాస్పిటల్ లో అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీస్ లు ఎంత వారించిన బంధువులు వినకుండా మొండికేయడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి సద్దుమణిగించారు. మృతుని తాండ లో పెద్ద ఎత్తున పోలీసులు మొహరించి ఎలాంటి అవాంఛ నీయ సంఘటన తలెత్త కుండా రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వం లో నలుగురు ఎస్సైలు, సి ఆర్ పి ఎఫ్ బాలగాలతో, సిబ్బంది తో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.మృతుని భార్య రోదనలకు చూపరులు కంటతడి పెట్టారు.ఈ విషాద ఘటన ఎటు దారితీస్తుందోనని తాండ వాసులు, అంసాని పల్లి ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నోవా ఆసుపత్రి జూలై 14 న ప్రారంభోత్సవం . ప్రజల సౌకర్యం కొరకు

ప్రత్యేక ఎముకల వైద్య సేవలు

డాక్టర్ అహ్మద్, అబ్దుల్ రౌఫ్



**కల్హేర్ ది. 12.జూలై. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో మారుమూల ప్రాంతమైన సకల సౌకర్యాలతో ప్రత్యేక ఎముకల చికిత్స కొరకు జూలై 14న నోవా ఆసుపత్రిలో అందించే ప్రత్యక ఎముకల వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు అహ్మద్, అబ్దుల్ రౌఫ్ అన్నారు. వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఈ నెల 14వ తేదీ అనగా సోమవారం నాడు నారాయణఖేడ్ పట్టణంలోని శివాజీ చౌక్ దగ్గర నోవా ఆసుపత్రి ప్రారంభం కానుందన్నారు. ఆసుపత్రిలో డాక్టర్ సుదర్శన్ వెద్దేమని ఎం.బి.బి ఎస్, ఎం.ఎస్ ఆర్థోపెటిక్స్అన్ని వేళ్లలో అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యక ఎముకల చికిత్సతో పాటు మోకాళ్ళ నొప్పులకు పి.ఆర్.పి ఇంజక్షన్ చేయబడును, అపెండెక్స్, హర్నియా, హిస్టరెక్టమి, హైడ్రోసిల్, కాలిన గాయాలు, పాము కాటుకి మరియు విషం తాగిన వారికి చికిత్స, ఎముకల వైద్య సేవలు నడుమునొప్పి, మెడ నొప్పి, సయాటికా, కీళ్లనొప్పులు, మడిమ నొప్పి, కండరాల నొప్పులు, కీళ్లవాతం, విరిగిన ఎముకలకు ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలతో పాటు పక్క రాష్ట్రాలయిన కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గర్భిణీలకు సంపూర్ణ వైద్య సేవలు అందుతున్నాయి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )12 జూలై :** మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు సంపూర్ణ వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలో నవజాతు శిశువుల ప్రత్యేక విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. నవజాత శిశువులకు అందుతున్న వైద్య సేవలు గురించి సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో . జూన్ మాసంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో 350 ప్రసవాలు నిర్వహించామని, అంతేకాకుండా ఫ్యామిలీ ప్లానింగ్ సంబం ధించి ఇప్పటివరకు 50 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత సంవత్సర కాలంలో సుమారు 150 నుండి 200 ప్రసవాలు జరిగేవని, ఇప్పుడు ఆ సంఖ్య ప్రతి నెల 300 నుండి 400 కు పెరిగిందన్నారు . ప్రతి పీహెచ్సీ పరిధి లోని గర్భిణులను ట్రాక్ చేస్తూ వారికి ఆశా, ఏఎన్ఎంలను ఆటాచ్ చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్ర సవాలు



పెంచుతున్నామన్నారు. గర్భిణులకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామన్నారు. ఓపీ అధికంగా వస్తు న్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. గైనికల్ సేవలే కాకుండా మిగిలిన విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆస్పత్రి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, వివిధ విధులు నిర్వహించే డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆలయాల వద్ద అన్నదానం సంతృప్తినిస్తుంది

పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జులై 12** దైవ సన్నిధాలు, ఆలయాల వద్ద అన్న ప్రసాధన వితరణ చేస్తే సంతోషంతో పాటు మనసు ప్రశాంతత నెలకొంటుందని పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు అన్నారు .మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కీర్తిశేషులు పట్లోరి అమృత భాయ్ జ్ఞాపకార్థం పట్లోరి ట్రస్ట్ ఫౌండేషన్ బాలకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద బండారి వెంకటేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గణేష్ శర్మ



మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష జప యజ్ఞం

హాజరైన కర్ణాటక మంత్రి,

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, జూలై 12( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరా సంగం ప్రకృతికి ప్రశాంతతకు నిలయ మైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న లక్ష జప యజ్ఞము, శివపార్వతుల కళ్యాణం, కార్యక్రమానికి కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ముఖ్య అతిథిగా హాజరు పూజలు నిర్వహించారు. వారికి ముందుగా అర్చకులు, ట్రస్టు సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా పలికారు. జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, దత్త యజ్ఞం పూర్ణవతి, లక్ష జప యజ్ఞంలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి



అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నల్ల పోచమ్మ ఆలయ హెూమం. పూజ కార్యక్రమంలో..

మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డిపూజలు



**కల్హే ర్. 12.జూలై ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం ఖానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో శనివారం హెూమం, యజ్ఞం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, జయశ్రీ రెడ్డి దంపతులు యజ్ఞం పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు పుష్కలంగా కురిసి పాడి పంటలు ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## రైతు సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలిలి

తొగుట ఎఫ్ ఫీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట జూలై 12 =(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం రైతులను సంఘటితం చేసి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తొగుట ఎఫ్ పీ సీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు..వెంకట్రావుపేటలో ఏర్పాటుచేసిన రైతు సంఘం అభివృద్ధి కోసం రైతులు సహకారం అందించాలని ఆయన కోరారు.. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు.. యూరియా కొరత ఉన్న సమయంలో కూడా ప్రభుత్వం ఎఫ్ పీ సి లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, మూడు లారీల యూరియా రైతులకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు.. రైతులు యూరియా డిఏపీతోపాటు ఇతర ఎరువులు విత్తనాల కోసం మన రైతు సంఘం షాప్ లో కొనుగోలు చేయాలని ఆయన కోరారు.. రైతు సంఘం లో సభ్యత్వం కోసం రైతులు ముందుకు రావాలని తొగుట మండలంలోని రైతులు రూ.2000 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు... యూరియా వాడకం మూలంగా జరిగే నష్టం నివారించడానికి ప్రభుత్వం రాను రాను యూరియా ఉత్పత్తిని తగ్గిస్తారని, నానో యూరియా కు ప్రోత్సాహం అందిస్తారని రైతులు నానో యూరియా డి ఏ పీ ల పై అవగాహన పెంచుకోవాలన్నారు..నానో వినియోగం కోసం ఇఫ్కో వారు డ్రోన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. నానో యూరియా, నానో డి ఏ పి ని రైతులు వరితోపాటు మొక్కజొన్న పత్తి, కూరగాయల పంటలకు పిచికారి చేసుకొని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు..

# నిస్వార్థ ప్రజా సేవకుడు గుల్టపు మచ్చేందర్



-ఆయన సంకల్పం ఖేడ్ ప్రాంత అభివృద్ధి

-జీఎంఆర్ ఫౌండేషన్

**కల్హే ర్. 12.జూలై ట ప్రజా జ్యోతి ఈ** సేవలకు అడుగడుగున ప్రజల నీరాజనం -సేవకార్యక్రమాలతో ప్రజల మన్ననాలు పొందుతున్న గుల్టపు మచ్చేందర్ తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన గుల్టపు అంజయ్య, గుల్టపు సుశీల దంపతులకు గుల్టపు మచ్చేందర్ జన్మించారు. బాల్యంలో తల్లిదండ్రుల వెంట ఉండి వారిద్వారా ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, సామాజిక స్పృహను నేర్చుకోనగలిగారు. మారుమూల గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన కారణంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజల, వ్యవసాయదారుల కష్టసుఖాలను, సాధకబాధకాలను తెలుసుకోవడంతోపాటు తల్లిదండ్రుల సామాజిక స్పృహను చూస్తూ పెరిగారు. 2023 ఎన్నికలలో మహా రెడ్డి భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా పని చేశారు. 2024 లో జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఏ.ఐ.ఎఫ్.బి పార్టీ టికెట్ తో పోటీ చేశారు. ఆ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం పర్యటించి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి నియోజకవర్గ పజకు తనవంతు సహాయ సహకారాలు అందించడానికి జీఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపించారు. విద్యాభ్యాసం ప్రైమరీ విద్యను స్వగ్రామమైన మార్డి గ్రామంలో అభ్యసించారు. ఉన్నత పాఠశాల విద్యను బోధన్ లోని రాజరత్న రెసిడెన్షియల్ హైస్కూల్లో పూర్తి చేశారు. నలంద కళాశాల నుండి ఇంటర్మీడియట్. బి.వి.ఆర్.ఐ. టి నర్సాపూర్ నుండి బిటెక్ కంప్యూటర్స్ విద్యను పూర్తి చేశారు. నాన్న గుల్టపు అంజయ్య నిబద్ధతతో కూడిన టిడిపి నాయకుడు. 2014 లో టీడీపీ జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేశారు. తల్లిని ఎంపీటీసీగా గెలుపించుకొని కల్హేర్ మండలం ఎంపీపీగా ప్రజలకు సేవలు అందించారు. ఆ తర్వాత టిఆర్ఎస్ నాయకుడిగా ప్రజలకు ఏనలేని సేవలు అందించారు. తల్లి యొక్క సేవాభావం వల్ల, ఆయన రాజకీయ చతురత, సేవా దృక్పథం ఆయనపై బాల్యంలోనే చాలా ప్రభావం చూపించాయి. వైవాహిక జీవితం: 2013లో సౌమ్యతో ఆయన వివాహం జరిగింది. ఆయనకు ఒక కుమారుడు ఉన్నాడు. రాజకీయ ప్రస్థానం: అమెరికాలో ఉంటూ 2009 నుంచి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని రకాల ఆందోళనలు, నిరసన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాను. 2011లో మార్డి పీఏసీస్ చైర్మన్ కావడానికి ఆయన తమ్ముడికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. 2014 జెడ్పిటిసి ఎన్నికలలో మరియు 2016 నారాయణఖేడ్ ఉపఎన్నికల్లో ఆయన కుటుంబం ద్వారా ఆయన వంతు సహాయ సహకారాలు అయ్యేందుకు ఆయన కుటుంబం కృషి చేసింది. 2019లో స్థానిక సంస్థల ఎన్నికలలో అమ్మను ఎంపీటీసీగా గెలిపించుకున్నారు. కల్హేర్ మండలం ఎంపీపీగా సేవలు అందించారు. లక్ష్యం : ఆయన శక్తి సామర్థ్యాలను ఉపయోగించి నారాయణఖేడ్ ప్రజల యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపరచడానికి నిర్విరామంగా కృషి చేస్తూ, తద్వారా బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్రను పోషిస్తూ, ఆయన యొక్క పూర్తి సమయాన్ని పార్టీ కొరకు



కేటాయించాలని ఆయన లక్ష్యం. కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు మార్గదర్శకులుగా చేసుకొని టీఆర్ఎస్ పార్టీలో పని చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాను. సేవాకార్యక్రమాలు : అనేకమంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుకోడానికి సహాయం చేశారు. అనేకమందికి అమెరికాలో ఉద్యోగాలు ఇప్పించి, ప్రాజెక్టులు పెట్టుకోవడానికి ప్రోత్సహించి,చాలామంది విద్యార్థులు ఎంఎస్ చదువుకోవడానికి చదవడానికి ప్రోత్సహించారు.ప్రస్తుతం గుల్టపు మచ్చేందర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలకు సహాయం, పేద ప్రజలకు విద్య, వైద్యం కొరకు ఆర్థిక సాయం చేస్తూ ప్రజలతో మమేకమై సేవలందిస్తున్నారు. వృత్తి : ఐటీ రంగంలో 20 సంవత్సరాల అనుభవం కలదు.యుఎస్ఏ మరియు భారతదేశంలో అనేక వ్యాపార సంస్థలు నెలకొల్పి, వాటి ద్వారా వచ్చే ఆదాయ వనరులతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నారాయణఖేడ్ యొక్క భౌగోళిక సామాజిక పరిస్థితులపై పూర్తిగా అవగాహనకు వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీని వేదికగా చేసుకొని ఆయన శక్తి సామర్థ్యాలకు తగ్గట్లుగా నారాయణఖేడ్ ప్రాంతానికి, ప్రజలకు అన్ని రకాల సేవలు అందించాలని ముందుకు వచ్చారు. తెలంగాణ ప్రాంతం యొక్క ప్రత్యేక అవసరాలను గుర్తించిన కే చంద్రశేఖర్ రావు గారి ముందుచూపు, వారు చూపిన తెగువ, వారి మేధస్సు,వారు ప్రకటించిన ఉద్యమం స్ఫూర్తి ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది. కేటీఆర్ మరియు హరీష్ రావు గారి అకుంఠిత కార్యదక్షత ఆయనను బీఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షితుడిని చేసింది. అమెరికా నుండి తెలంగాణకు వచ్చి సొంత ఖర్చులతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసేలా ఆయనను ప్రేరేపించింది. విదేశ తిరుగు ప్రయాణం విదేశాల నుండి తిరిగి వచ్చిన అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించి అధ్యయనం చేసి నియోజకవర్గ స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజల దీనస్థితిని, ఆర్థిక స్థితిగతులు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రజలు పడుతున్న బాధలు ఆవేదనను అనునిత్యం వివిధ ప్రాంతాలకు వలసకు వెళ్తున్న వారిని చూసి చలించిపోయారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారిని ఆదుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందించారు. ఆర్థిక సహాయం పొందిన వారు ఆయన ముందు మాతోపాటు నియోజకవర్గంలో ఇలాంటి వారు చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. దీంతో ఆయన స్పందిస్తూ ప్రజలు పడుతున్న కష్టాలను చూసి వారిని ఆదుకోవడానికి జీఎంఆర్ ఫౌండేషన్ను ఏర్పాటు చేసి, జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందించడానికి శాయశక్తుల కృషి చేస్తున్నారు. పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ప్రజలకు తల్లిదండ్రులు అందించిన సేవలను చూసి వారిని ఆదర్శంగా తీసుకొని నా జీవితం ప్రజాసేవకే అంకితం చేశా. కేసీఆర్ ఆశీస్సులతో కేటీఆర్, హరీష్ రావు అడుగుజాడల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా. ఎల్లప్పుడు ఖేడ్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా. జీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తా. గుల్టపు మచ్చేందర్ జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎం ఆర్ ఎఫ్)

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా?? సిద్దం. ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, జూలై 12( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో శనివారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు (1) గడిల. సిద్దా రెడ్డి (?41,500/-హుగ్గేల్లీ గ్రామం (2) బి.మాణేమ్మ - మొగడంపల్లీ(60,000/) (3)సంగమేశ్వర్ - న్యాల్కల్ (?55,000/-) (4)యం.వినయ్ (?35,000/-) (5)బేగరి. ప్రవీణ్ - జహీరాబాద్ (?30,000/-), (6) ఇస్మాలప్ప - గోపన్ పల్లి (?48,500/-),(7) అన్వర్ - జహీరాబాద్ (?32,500/-), (8) నాగమ్మ - జహీరాబాద్ (?44,000/-), (9) భరత్ రెడ్డి - మొగడంపల్లీ (?60,000/-),(10) లచ్చమ్మ - జహీరాబాద్ (?60,000/-),(11) శ్రీకాంత్ -మొగడంపల్లీ (?60,000/-),(12) వీరన్న - ఝరాసంఘం (?60,000/-),(13) నర్సింహులు- న్యాల్కల్(?24,000/-) ,(14) యాదమ్మ - కోహీర్ (?20,000/-)(15) అశోక్ - కోహీర్,(?33,500/-), (16) రజనీకాంత్ -జహీరాబాద్ (?60,000/-),(17) అశ్యబేగం -జహీరాబాద్ (?27,500/-), (18)లక్ష్మారెడ్డి - జహీరాబాద్ (?57,500/-) (19) మల్లారెడ్డి -జహీరాబాద్ (?51,500/-), (20)ప్రతిభ - జహీరాబాద్ (?60,000/-), (21) లక్ష్మీ- జహీరాబాద్ (?60,000/-), (22) రమేష్ - జహీరాబాద్ (?55,000/-),(23)రామక్రిష్ణ - జహీరాబాద్ (?32,500/-),( 24) అశ్విని - హద్నూర్ (?60,000/-), (25) శ్రీకాంత్ -కోహీర్ (?60,000/-), (26) వైభవ్ - జహీరాబాద్ (?60,000/-), (27) మాణిక్ - న్యాల్కల్ (?60,000/-), (28) మాణేమ్మ -మొగడంపల్లీ (?60,000/-) మొత్తం ? 13,68,000 /- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్(సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందు బాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి బేగం, మల్లి కార్జున్ రెడ్డి, భీమయ్య, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజు, అశ్విన్ పాటిల్, హర్షవర్ధన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, నథానెయల్, సునీల్, నర్సింహా యాదవ్, నాగి శెట్టి, మల్లికార్జున్, గోవర్ధన్ రెడ్డి, ఇమామ్ పటేల్, హన్మంత్ రెడ్డి, నిజాం, రాజేంద్ర, వేంకట్ రెడ్డి, సందీప్ మరియు లబ్దిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థుల పాలిట ఆశా దీపాలు





గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, కళాశాల హాస్టల్స్ కలెక్టర్

మౌలిక వసతులపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం

మెదక్ జిల్లాలో 8 గిరిజన సంక్షేమ ప్రీ మెట్రిక్ ,పోస్ట్ మెట్రిక్ ప్రభుత్వ, రెసిడెన్షియల్ హాస్టల్స్ మరమ్మత్తుల నిమిత్తం 2 కోట్ల 21 లక్షల నిధులు మంజూరు.

ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు

మెరుగైన భవిష్యత్ కి భరోసా కల్పన

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి) జులై 12:** గిరిజన విద్యార్థిని విద్యార్థుల పాలిట ఆశా దీపాలు గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, కళాశాల హాస్టల్స్ వారి సంరక్షణకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుం టుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహము ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల వసతి గృహంలో పనిచేస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి ,విద్యార్థులకు అందిస్తున్న మెనూ, వంటగది , స్టోర్ రూమ్, మరుగుదొడ్లు,సౌకర్యాలను పరిశీలించి స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా మరమ్మత్తు పనులు చేపడుతున్నట్టువివరించారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో మెదక్ జిల్లాలో 8 ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో మరమ్మత్తుల నిమిత్తం 02 కోట్ల 21 లక్షలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. మెరుగైన ఇతర అత్యవసర వసతులతో గిరిజన సంక్షేమ వసతి గృహాలు నవశోభను సంతరించుకోవడం సాధ్యమని చెప్పారు. వారందరూ ఒక ఆశ్రమం లో ఉంటున్నట్టు గా కాకుండా ఒక ఇంట్లో ఉన్నట్టు ఫీల్ అయ్యేలా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మంచి చదువు, ఆహ్లాద వాతావరణం, భోజనం వీటితో పాటు , విద్యాసంస్థల్లో మరమ్మత్తు పనులు చేపట్టి ఉత్తమ మౌలిక వసతులు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు..., వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు గిరిజన సంక్షేమ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థుల ఉన్నత విద్యకు, ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహ వార్డెన్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నార్ను

# స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటాపోటీ అభ్యర్థులు



- కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ మధ్య హవా మాదంటే మాది అంటున్నారు.
- జిల్లా కలెక్టర్ సారు కాస్త ఇందిరమ్మ ఇళ్లపై అర్హులైన లబ్ధిదారుల సర్వే నిర్వహించాలి
- ఇందిరమ్మ ఇళ్లలో కమిటీ జాప్యంతో కాంగ్రెస్ గెలిచేనా
- కాంగ్రెస్ టీఆర్ఎస్ ఈ రెండింటి మధ్యలో బిజెపి స్థానిక సంస్థల్లో ముందుకు వచ్చేనా

**మనోహరాబాద్, జులై 12 ( ప్రజా జ్యోతి )** స్థానిక సంస్థలు దగ్గర పడుతుండడంతో గ్రామాలలో డి అంటే డి అంటున్న అభ్యర్థులు. స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలు ఇదిలా ఉండగా మనోహరాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలలోరోజుకు రోజుకు దగ్గర పడుతున్నాం తో గ్రామాల్లో పోటీ చేసే వారు. రాజకీయంగా ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా గ్రూపు తయారుచేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కొంత పొరపాటు చేసిందని పలు గ్రామాలలో ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నిరుపేద ప్రజల ఇళ్లను నిర్మిస్తూ కాంట్రాక్టర్ గా నిరుపేద లబ్ధిదారులను మోసం చేసి గ్రామాల్లో కమిటీ మెంబర్లు కాంట్రాక్టర్ గా ముందుకొస్తున్నారు. ఏం తెలియని అమాయక ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కమిటీ మెంబర్లకే ఇల్లు గుతే కప్పలు చెబుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు కాంగ్రెస్ అధికారంలో ఉంది అని విరివేగుతూ తనకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇద్దరమ్మా ఇల్లే కాకుండా కాంగ్రెస్ బడా నాయకులు అడ్డం పెట్టుకొని ఇల్లీగల్ దందాలు చేస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు ఎందుకు రాలేదని అడిగితే నీవు వేరే పార్టీ మనిషివి అంటూ లేదా నేను చెప్పినట్టు నువ్వు వినలేవు అంటూ పలు ఊర్లో విమర్శలు వినిపిస్తున్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్

బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవ్

కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ

మెదక్ అభివృద్ధి విషయంలో రాజీలేదు

పదేండ్లు మెదక్ ను సర్వనాశనం చేసిన బిఆర్ఎస్

పదేండ్ల బిఆర్ఎస్,18నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు రెడీ

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

మెదక్ లో కాంగ్రెస్ నేతల సంబురాలు



**మెదక్ (ప్రజాజ్యోతి) జులై 12:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్ అని,ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతనికి పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్విట్లు పంచుకొని సంబురాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గొప్ప వరం 42శాతం రిజర్వేషన్లు అని వారు కొనియాడారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవని వారుహెచ్చరించారు. ఇప్పటివరకు చట్టసభల్లో మెట్లు ఎక్కని కులాల కోసమే బిసి రిజర్వేషన్లు పెంచుతున్నామన్నారు. ఇప్పటికే బిసి బిల్లు అమోధించి కేంద్రానికి పంపామని, దానికి ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రధానిని కొరామన్నారు. ఒకవేళ అందులో చేర్చడం ఆలస్యమయితే స్థానిక సంస్థల్లో పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రిజర్వేషన్ ల అంశం పార్టీలకు అతీతమైందని,దీనిపై రాజకీయాలు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్ ల కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, దేశానికి స్వాతంత్యం తెచ్చింది.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. మెదక్ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టం చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై, 18నెలల కాంగ్రెస్ పాలనపై తాము చర్చకు సిద్ధంగాఉన్నామన్నారు. పదేండ్ల లో భూ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి మాఫియా లు మెదక్ లో రాజ్యమేళా యని వారు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మెదక్ ను సర్వ నాశనం చేసిందని, ఒక్కొక్కటి చేసుకుంటూ మెదక్ ను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తున్నా మన్నారు. అభివృద్ధి కి అడ్డుపడితే సహించేదిలేదని వారు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ లకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుప్రభాతరావ్, రాజిరెడ్డి,శ్రీనివాస్ చౌదరి ప్రశాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రావ్, గంట రాజు, ముత్యం గౌడ్,శంకర్, అశోక్, బొజ్జ పవన్, సాన సత్యనారా యణ,నాగరాజు, అక్బర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, గోదల జ్యోతి, హరిత నర్సింగ్ రావ్, నోముల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

-కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేయాలి.
-అందోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం.
-విద్య వైద్య రంగాల అభివృద్ధికి నియోజకవర్గంలో పెద్దపీట.
-ఆందోల్ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలకు విజ్ఞప్తి.



**అందోలు, జూలై 12, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో ఆందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలా కార్యాచరణను రూపొందించుకోవాలని ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను దశలవారికి అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, భూభారతి రైతుల రుణమాఫీ, రైతు భీమాలను అమలు చేయడంతో పాటు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం, ధాన్యం కొనుగోల్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నమన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకి వివరించాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ కార్యకర్తలను కోరారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం గత 18 నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివరించాలని మంత్రి కోరారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో మండలాలలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో సిలారపు త్రిష దామోదర్ రాజనర్సింహ, పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పిసిసి సభ్యులు కిషన్, ఏఎంసీ చైర్మన్లు సుధాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, కచూర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దిగంబర రావు, శేషారెడ్డి, రమేష్, నిమ్మ రమేష్ , బాలాజీ నర్సింహులు, పద్మనాభరెడ్డి, దశరథ్, దుర్గారెడ్డి, పోలీసు కృష్ణ, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీమా సొమ్ము కోసం అత్తను చంపించిన అల్లుడు

పెద్దమాసాన్ పల్లిలో సంచలనం
కేసును చెందించిన తొగుట పోలీసులు




**తొగుట జులై 12( ప్రజా జ్యోతి):** మానవ సంబంధాలు స్వార్థం మూలంగా మంటగలిసి పోతున్నాయి.. నమ్మిన భార్య, భర్తలను నమ్మించి గొంతు కోస్తున్న సంఘటనలు చోటుచేసుకుండగా.. అత్త పేరు మీద బీమా చేయించి, తర్వాత హత్య చేయించి సొమ్ము చేసుకోవాలనే అల్లుని కుట్ర సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని పెద్ద మాసాన్ పల్లిలో సంచలనం సృష్టించింది.. సంఘటనకు సంబందించి సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా : అనురాధ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..సిద్దిపేట జిల్లా తొగుట మండలం లోని పెద్దమాసాన్ పల్లికి చెందిన తాళ్ల వెంకటేష్ అదే గ్రామానికి చెందిన తాళ్ల కర్ణాకర్ కు అప్పుగా రూ. 1.30 లక్షల అప్పుగా ఇచ్చారు. అదే విధంగా పౌల్ట్రీ ఫామ్ వ్యాపారం, వ్యవసాయం చేసి రూ: 2.20 లక్షల అప్పుల పాలయ్యడు.. అత్త పేరుమీద బీమా పాలసీలు చేసి చంపేసి బీమా సొమ్ము ను పొందాలని పథకం పన్నాడు..ఈ క్రమంలో తన స్వంత అత్త అగు సిద్దిపేట పట్టణంలోని ఇందిరా నగర్ కు చెందిన వికలాంగురాలు అగు తాటికొండ రామమ్మ (50) పేరున పోస్టాపీస్ లో ఏడాదికి రూ. 755 చెల్లించి రూ: 15 లక్షల బీమా, ఎస్ బీ ఐ లో ఏడాదికి రూ. 2 వేలు చెల్లించి రూ. 40 లక్షల బీమా చేయించాడు. అలాగే తన మిత్రుడు కర్ణాకర్ తండ్రి సత్తయ్య పేరు మీద ఉన్న భూమిని 0-28, గుంటలు అత్త అగు రామమ్మ పేరు మీద చేయించి రూ. 5 లక్షల రైతు బీమా కోసం దరఖాస్తు చేశాడు. ఏదైనా వాహనంతో డీ కొట్టి చంపేసి, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించింది అని బీమా సొమ్ము కాజేయాలని కుట్ర పన్నాడు. ఇది తన ఒక్కనితో కాదని, మిత్రుడైన కర్ణాకర్ తో ఒప్పందం చేసుకున్నాడు.. నాకు ఇచ్చే రూ. 1. 30 లక్షలు ఇవ్వాల్సిన అవసరం లేదని, పైగా బీమా సొమ్ము చేరిసగం పంచుకుందామని మాట్లాడుకున్నారు..ఈనెల 7న సిద్దిపేట లో %ఖా%1802277 తార్ వాహనాన్ని సెల్ఫ్ డ్రైవింగ్ లో కర్ణాకర్ తీసుకున్నారు..నేను ఈరోజు పెద్దమాసాన్ పల్లి శివారులోని పొలం వద్దకు టివి ఎస్ వాహనం మీద తీసుకొని రావడం జరిగింది.. ఆమెను వాహనం మీద కూర్చో పెట్టి పొలం లోకి వెళ్ళాను నువ్ కారుతో డీ కొట్టాలని వెంకటేష్ వాట్సాప్ కాల్ లో కర్ణాకర్ కు తెలియజేశారు. తర్వాత తార్ వాహనం తో టి వి ఎస్ వాహనం మీద ఉన్న రామమ్మ ను డీ కొట్టి చంపేశానని కర్ణాకర్ తెలుపడంతో ఏమి ఎరుగనట్లు వెంకటేష్ మా అత్త ను ఎవరో డీ కొట్టి చంపేశారని డ్రామా మొదలు పెట్టారు.. కేసు విచారణ మొదలు పెట్టినతొగుట సీఐ లతీఫ్, ఎస్ ఐ రవికాంత్ రావులు లోతుగా విచారణ చేయడంతో కుట్ర బయటపడింది.. విచారణలో నిజం ఒప్పుకున్న తాళ్ల వెంకటేష్, తాళ్ల కర్ణాకర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీపీ డా : బి అనురాధ తెలిపారు.

## ఆర్థిక కారణాలతోఆత్మహత్య,,,



కుటుంబ పోషణకు భారంగా ఉందని కార్మికుని మృతి,,,,, గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ పరలోకాలకు,,,,, ప్రజా జ్యోతి రామాయంపేట జులై 12 చేస్తున్న కూలి పనికి సరైన ఆర్థిక వనరులు లభించడం లేదని కుటుంబ పోషణ భారంగా మారడంతో జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు రామాయంపేటపోలీసుల వివరాలు ప్రకారం రామాయంపేట కుమ్మరి భూమయ్య 44 సంవత్సరాలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రతిరోజు కూలి చేసి జీవించేవాడని కానీ 11వ తారీఖున తన సొంత ఇంట్లో బాత్రూంలోకి వెళ్లి తలుపు వేసుకొని తెలవని గడ్డి మందు తాగాడని తలుపు తీయని అరవడంతో తలుపు తెరిచిన భూమయ్య తాను గడ్డి మందు తాగాలని చెప్పడంతో అతని భార్య వినోద నార్సింగ్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కానీ పరిస్థితి విషమించడంతో కొంపల్లి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు మృతుడి భార్య వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్థిక కారణాలవల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్.



**కల్హే ర్. 12.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని ఎంపీ సురేశ్ షెట్కర్ అన్నారు. ఖేడ్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగారెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు

## మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం

**కల్తీ కల్లు ఘటన బాధాకరం : మంత్రి జూపల్లి**

**వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు ఘటన చోటు చేసుకోవడం బాధాకరం.